
ముక్కలయిన అద్దంలో ఆమె చూసుకున్న కొత్త జీవితం!

# అద్దం




అద్దంలో కన్పడుతున్న నా ముఖంలో వెలితి - నా జీవితంలో లాగానే!

అమ్మకూ్కడా నేనీ మధ్య తరచుగా అద్దంలో కన్పడడం - చిత్రంగా తోస్తోంది. అవును! అద్దంలాంటి నా మనసుతో ఎదురుపడడం ఎవ్వరికి చిత్రంకాదూ? అందులో వెన్నెల రాత్రుల్లో వేగిపోయే వసంతాలు - అద్దాల్లో మసకబారడం ఎంత సమంజసం?!

"అమ్మ అయోమయంలో ఎంత అర్థముందో నా గుండెలో అంత 'అగ్ని' ఉందని ఎందుకు గ్రహించరు?

చల్లటి మలయ మారుతమొకటి రవ్వంతైనా సిగ్గపోకుండా శరీరాన్నంతా ఆక్రమించే ఆ చల్లదనానికి రగిలిపోనివారెవ్వరీ జగతిలో?...

పొంగారే నా యవ్వనమంతా ఏమిటో తెలియని దాహంతో తపించిపోతూ... గొంతెండిపోయే ఆరాటంలో పెదవుల నడుమ నలిగిపోయే కాలం...

తెల్లదనంలో మల్లెల సుగంధాన్ని ఆస్వాదించే అనుభవం తెలీని ఆలోచన్లు... ఇవన్నీ ఎవరికీ అర్థంకావు. ఎప్పుడూ ఎందుకే ఆ వెధవద్దం ముందు కూర్చుంటావ్?''

ఏం - అని అడగలేన్నేను. కారణం మరేవీ లేదు. అలా అరిచే అమ్మగొంతులో తనకర్థంకాని ఆవేదన - నాకర్థమైన వేదన!

''నా నుదుటిన తిలకం లేకుండా మిగిల్చిన లోటుని నే భరించలేకుండా ఉన్నానంటే తిడుతుందేమో అమ్మ?!

అవును - నా సింధూరయోగం జన్మతః నాకు వచ్చింది కాదని తీసేశారు! అదీ - దాని



విలువే తెలియని వయసులో మరొకరికి కట్టబెట్టి, వయసు ఊసే తెలీకుండానే ఓనాడా మనిషి నిర్జీవుడవడంతో, నా వయసుకి నిషేధం పెట్టారు! సుఖం అందని ఎండమావే - మరిక ఈ జీవితానికి. కానీ పరుగుల్తీసే కాలం - పెరిగే వయసు ఈ మనసుకి సైతం కళ్లేలు వేయగలవా?... మనసు అనేది అసలు ఉందా - నా భ్రమేనా? లేకుంటే ఈ

అద్దాన్నెందుకు ప్రక్కకు పడేయలేకపోతున్నాను? పగిలిపోతుందనా? ఊహు - కాదు - నా మనసులా స్వచ్ఛంగా వుందని! ... అవును నా మనసుకి దర్పణం ఈ అద్దం...!!

ఇందులో నా ముఖమేకాదు మరెన్నో స్పష్టంగా చూడగల్ను! ఆ నీలికళ్లలో మెరిసే వినీలాకాశాన్ని... ఆ కనురెప్పల రెపరెపల్లో కోరికల సందళ్లని... పంటి బిగువులో అదిమే ఆరాటాన్ని శంఖంలాంటి మెడలో ఇరుక్కున్న ఉద్విగ్నపు గొంతు గుటకల్ని... ఇంకొంచెం క్రిందుగా ఉప్పెనలు సైతం సిగ్గులిరేట్టు రగిలే యెద పొంగులు... వాటినంటిపెట్టుకునున్న హృదయ కవాటాలు... ఎన్నో... మరెన్నో...

కానీ అమ్మ మాత్రం ఒక్కటే చూడగల్గుతుంది. కూతురు చేతిలో అద్దం! బహుశా అద్దం కోరిక్కి ప్రతిరూపమా? ఏమో తెలీదు నాకు. కానీ నాకు మాత్రం నేనే... ఈ అద్దంలో - అద్దంలో నేనే కన్పడ్డాను!

అమ్మ ఆందోళనలో ఆత్రుతలోనూ అర్థముందనిపిస్తోంది. అదీ ఈ అద్దం మసకబారిపోతోందనిపించేమో?

నిజంకూడా అదేనేమో మరి?

''... ఒక్క బొట్టు చుక్కంటే ఎంత బావుండేది సుమీ మీ ముఖం!!'' కొద్దిరోజుల క్రితం ప్రక్కింట్లో ఓ గదికి దిగిన అబ్బాయన్న మాటలవి.

ఆ క్షణం నా గుండెల్లో వేగం - ఎవరికీ **తెలీదు**, నా కళ్లకి మినహా! గమనించాడదీ ఆ అబ్బాయి! పేరు రజనిట. అమ్మాయి పేరులా వుందని నే మనసనుకుంటున్న మాటలనేసరికి నిజంగా నా మనసు వణికింది. అమ్మకు తెలియకుండ జరిగిన ఆ పరిచయం పెరిగింది కూడా! అటు అమ్మ ఓ స్కూల్లో పనిచేస్తుండడంవల్ల తండ్రి అనే ఆయన్ని నెల్లో ఏ ఒకరోజో ఇంట్లో చూడడంవల్లను నాన్నగార చేసేదంతా టూర్స్‌లోనే - బిజినెస్సంట కానీ 'కానీ' కూడా దాచనీయలేదేనాడు.

ఐతే నాకు అయిన వివాహం - అతని కాపురం - కలిగిన వైధవ్యం - ఆయన్ని బాగ కుంగదీశాయి. అందుకే ఆయన నా ముఖం చూడ్లేకపోయేవారు. బహుశా అదే కారణంచేత ఎక్కువగా టూర్స్‌లో వుంటారనిపిస్తోంది. అమ్మ కాదంటుందా మాటలకి. నాకు నవ్వుకూడా రాదు. అమ్మెందుకు అవునందోనని. కానీ వాస్తవం మా ఇద్దరికీ తెలుసు. కానీ చెప్పుకోలేం!

ఈ గుండెల్లో పేరుకుపోయిన ఈ ఎగొనీయే బహుశ రజనితో మాటలు కలిపి వుండొచ్చు. రజని ఒక క్రొత్త ఆలోచనకు శ్రీకారం. నా అద్దంలో ఒకింత అస్పష్టత.. అది పూర్తిగా తెలిసేసరికి రజనికి నేనెంత దూరంగా వున్నా, ఎంత దగ్గరయానో అర్థమైంది! మసకబారింది అద్దం శుద్ధిలేక.

ఆరోజు అమ్మకూడా నాన్నతో కలిసి తిరుమల వెళ్లింది. నాకెందుకో వాళ్లతో వెళ్లాలన్పించలేదు. దేవుడనేవాడు నా బాధని, నా సుఖాన్ని, నా సంతోషాన్ని అర్థం చేసుకుంటేనే దైవత్వం ఉన్నవాడుగానీ, లేకుంటే ఒట్టి రాయేగదా... ఆ రాయిని నేను అమ్మలో చూట్టంలేదా - తప్పించుకుని తిరిగే

నాన్నలో చూడడం లేదా? విధికి నన్ను వైధవరాల్ని చేశారు - ఎవరైతేనేం - అజ్ఞానంతో! ఆ మాత్రం జ్ఞానమివ్వనివాడు దేవుడా? ఇలాంటి అస్తవ్యస్త మనసులో అన్నీ ప్రశ్నలే!

వాటికి సమాధానంగా, ఆ దేవదూతగా వచ్చాడా - ఈ రజనీ అని అనిపించింది. ఆనాటి సంఘటనతో ఆ ఘటన అమ్మకి, నాన్నకి తెలియలేదు. కానీ ఎలా చెప్పగల్ను? ఏమని చెప్పగల్ను? ఎప్పటిలా తెల్లారలేదా ఉదయం. చిన్న చిన్న చినుకుల్తో, జల్లులు తెరలుగా కురిసే వర్షం. నా అద్దంమీదకూడా తెప్పరిల్లే చినుకుల దొంతరలు... నీలి నీలి మేఘాలన్నీ జాలిగా కరిగిపోతున్న క్షణాల్లో నా మనసు అదోలా ఐపోసాగింది. అంతలో వచ్చేడు రజని. నేనసలు ఆ వర్షంలో నిలబడ్డానని, నా అద్దంమీద పడే చినుకుల్ని ఆపుతున్నానని మర్చిపోయానా క్షణంలో.

కానీ చప్పున అర్థమైంది. నా ఎదురుగా ఆ ధారల్లో నిలబడ్డ రజనిని చూసేసరికి నా శరీరం జలదరించింది. ఎక్కడో ఉరిమిన ఉరుముకి ఒక మెరుపు తళుక్కున మెరిసింది. నా అద్దంలోని కోరికలా! నా గుండె చప్పుళ్లు స్పష్టంగా వినిపిస్తుంటే రజని చూపుల్ని ఎదుర్కోలేకపోయాను.

అస్పష్టమైన ఉద్వేగం ఈ శరీరాన్ని మథిస్తుంటే రజని కళ్లు నాలోని అణువణువునీ చూడాలన్న తపనలో...

'మనూ...' నా పేరులో చివరక్షరం తీసేస్తే ఎంత బాగా వుంటుందాన్పించింది. కానీ ఆ పిలుపులో విన్పడిన కోరిక. నా కళ్లని దాటిపోనీకుండా దగ్గరగా వచ్చాడు. అదీ నా గుండె చప్పుళ్లు వినడానికన్నట్టు!

వణికింది శరీరం - ఆ ఆలోచనకే.

గబుక్కున వసారాలోకి పరుగెత్తాను. కానీ రజని మాత్రం నించున్నచోటే ఉండిపోయాడావర్షంలో. వెనుదిరిగి చూశాను. నీటి చుక్కలన్నీ ఒలికిపోయిన

## కలియుగ గాంధారి



రెండో నివాసి అయిన లిమోంటెనాకు 59 ఏళ్లు. ఆమె భర్త గెరార్డో అర్చినాకెసరస్ రైతు. ఆయన వయస్సు 60 సం॥లు. వీరిరువురికి 31,944లో అర్జెంటీనాలో వివాహం జరిగింది. ఈ దంపతులకు అనేకసార్లు కవలలు, కొన్ని సందర్భాలలో ఒకే కాన్పులో ముగ్గురేసి పిల్లలు కలిగారు. ఆ 73 మంది పిల్లలలో 61 మంది బతికి ఉన్నారు. వీరిలో ఆఖరికి కవలలకు 6మాసాలు. మైగాడ్. ఒక్కరితోనే వేగలేక ఛస్తున్న రోజులివి. ఏనీవే! ఈమె త్వరలో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కబోతోంది.

- ఎం. రజనీశకుంతల (సికింద్రాబాద్)

అద్దంలా కన్పడింది నా మనసు, రజని చూపులో! మరి నా కళ్లేం చెప్పాయో తెలీదుగానీ నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ వచ్చాడు. నాకెందుకో భయం వేసింది. మఱుక్షణం నవ్వు వచ్చిందికూడా. ఐతే నా మనసు నా మాట వినడంలేదని ఖచ్చితంగా అర్థమైంది. ఈ శరీరంమీద రజని చేతులు పడగానే నెట్టేయకపోవడంతో నా భుజాలమీదనుంచి ప్రక్కలకు జారుతున్న ఆ చేతుల్ని అడ్డగించింది - నా చేతిలోని నా అద్దం! కానీ రజనీనే దాన్నందుకుని ప్రక్కన కిటికీలో పెట్టాడు. నేనుమాత్రం అదంతా ఓ కలన్నట్టు చూడసాగాను. రజని చూపులు నన్ను నిలువెల్లా దహిస్తున్నాయి! తడిసి ఉన్న నా శరీరంలో వేడి వేడి సెగలు - అనుభవించడం నాకే ఆశ్చర్యంగా వుండింది. వాటిని మరింత ప్రోత్సహిస్తున్న ఈ మనసంటేకూడా చిత్రంగా వుంది! ఐతే ఆ అద్దం నా ముందు లేదు! నేనుకాని నేనేదో ఎన్నావహిస్తూంది.

మరుక్షణం లోపలకు వెళ్లి, ఒక్కసారిగా తలుపు వేయబోయాను. ఊహు... నీలుకాలేదు. అప్పటికే రజని వచ్చి, ఆ పని పూర్తిచేస్తుండడంతో నెమ్మదిగా రజని చేతులు నా వొంటిమీద ఆ తడి బట్టల్ని తీయసాగాయి. నన్నేదో అచేతన శక్తి మరిగిస్తోందేకాని ప్రతిఘటించనీయడంలేదు!

వీరెని వదులుకున్న నాశరీరంలో యవ్వనం పర్యాయ్యరంగా జిల్లుమంది. ఝల్లుమంది నా హృదయం - రజని చేతులు నా జాకెట్ హుక్స్‌మీద పడేసరికి! తడారిపోతున్న నా గొంతుక్కి కాసిన్ని నీళ్లందించే వాళ్లెవ్వరుట? గుండెలో పొంగే ఉద్రేకమంతా - రజని గుప్పిట్లో నిలిగిపోతుందేమోనన్న అనుభూతి...

నగ్నమైనా నా కోరిక - కిటికీలోని నా అద్దంలో మెరిసింది! ఆవేశంలో నా వయసంతా ఘనీభవించసాగింది. అబద్ధంకాని కలకి - నిజరూపం... స్తంభించిన కాలంలో - రజని, నేను. శరీరాల ప్రతిస్పందనలో దూరంకాలేని దగ్గరితనం, దరిలో ఇద్దరిగా - రగిలిపోతూ.. రజని చేతులు నా శరీరాన్ని తాకగానే జలదరించింది శరీరమంతా. వణికింది మా వయసంతా. ఇరుక్కుంది కాలం మా నడుమ. కానీ వేగంలా వేధిస్తున్న తాపం మా శరీరాల్ని హత్తుకునేట్టు చేస్తూ రజని... నాలోని అణువణువునీ స్పృశిస్తుంటే తెలిని కోరికే ముద్దై నేనైనట్టుగా అనుభూతి! నా మనసు రెక్కలు విప్పుకుని విహరించసాగింది. ఆనందపుటాకాశంలో!...

ఒక్కసారిగా కౌగిలించుకున్న రజని వాస్తవంలోకి లాగేడు నన్ను. ఈ శరీరం నా మాట వినడం మానేసి చాలాసేపైందప్పటికే. పైగా ఇంకా ఇంకా ఏదో కావాలని తహతహలాడ్తుంది. అదేమిటి? నా అంతరంగా తెలుసుకున్నట్టుగా నన్నాక్రమించేడు రజని!

సంపూర్తిగా నా గుండెలోతుల్లో నల్గిపోతున్న నా అస్పష్టపు కోరికలు నిస్పష్టంగా! కరిగిపోతున్న తమకంలో ఊయలలూగుతున్న నా ఆక్రందనలు... జారిపోతున్న వర్షంలా తరిగిపోయే ఆవేశాలు... అనుభూతుల ఆర్ణవాలు... పదే పదే పొందిన నా ఆరాటాలు... అన్నీ

చూస్తుంది. నా అద్దం స్పష్టంగా. కానీ నాకే కన్పట్టంలేదు. ఆ ఆనందం పేర్చిన పన్నీరు నా కంటి పొరలకడ్డు రావడంతో! రజని నీడిన కౌగిలిలో ఓ ఎడారి తుఫాను. ఓ వర్షపు రాగిణి దేనిని చూడగలిగాను? కానీ అదేదీ ఈ మనసుకి హాని చేయలేదు. అందుకే అది ఒక మధుర అనుభూతి! రజనికి మెరుపునిచ్చిన స్రవంతి!

ఆ తర్వాతినుంచే నా అద్దం నన్ను వెక్కిరించసాగింది. తనని సరిగా చూడడంలేదని. కానీ నా మనసు 'రజని' నీడలో చేరి సరిగా చేరలేకపోతూందికూడా.

అదే అర్థంకానిది అమ్మకి. ఐతే అమ్మ అనుమానం నాకు వచ్చిన 'వెక్కిళ్ల-వాంతులలో' నిజమైంది. నిలదీసిందమ్మ.

జవాబివ్వలేని నా మనసు వణికింది. చేజారింది నా అద్దం! నా కళ్లెదుటే ముక్కలయింది నా అద్దం!! భయపడ్డాను క్షణం. కానీ రెట్టించిన అమ్మకి ధైర్యంగా జవాబిచ్చాను.

రజనికూడా నేను లేకుండా బతకలేనని చెప్పడంతో తెల్లబోయిందమ్మ! కానీ వ్యతిరేకించింది నా నిర్ణయానికి. తన భర్త నిర్ణయంకూడా అదేనని చెప్తున్న అమ్మకి - తన కూతురూ ఓ అమ్మ అవుతుందని అర్థం చేస్కోదేం? ఆనందించదేం? అమ్మకాలేనితనం తన కూతురికి లేకుండా పోయిందని సంతోషించదేం?

''ఐతే నాన్న కళ్లల్లో చూడలిగిన సంతోషాన్ని! అదే నన్ను ఓదార్చింది....!

అందుకే నా నిర్ణయం 'రజని'తో జీవితాన్ని పంచుకోవడం అమలు జరుగబోతోంది.

పగిలి ఆ అద్దంలో ముక్కలైపోయింది నా జీవితంలోని పిరికితనం!

నా కొత్త జీవితమే నాకో కొత్త అద్దం. అదెన్నడూ మసకబారదు. పగిలిపోదు.

మరిక అర్థంకాని అర్థం నాకవసరంలేదు కూడా!!

*

